Postal regd: GTR/115/2025-27

Place your advertisements on website
https://rajadhanivartalu.com
call us at whatsapp
94406 62699



# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక

అమరావతి సంపుటి (Vol) : 10 సంచిక (Issue) : 42 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 (Andhra Pradesh Capital's First Telugu Weekly)

గురువారం, 5 - 2 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI : APTEL/2015/66622 Postal regd: GTR/115/2025-27 స్థాపితం : 2015


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

## మేము అధికారంలో ఉన్నంత వరకూ సహించం..రాహుల్‌కు అమిత్‌షా వార్నింగ్



**న్యూఢిల్లీ:** రిపబ్లిక్ డే వేడుకల్లో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఇచ్చిన విందులో ఆమె ఇచ్చిన గమోసా (స్కార్ఫ్)ను రాహుల్ గాంధీ ధరించకపోవడంపై కేంద్ర మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ ఏమి చేయాలనుకుంటే అది చేయవచ్చని, అయితే బీజేపీ అధికారంలో ఉన్నంత వరకూ ఆయనను ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిని అగౌరవ పరిచేందుకు అనుమతించమని అన్నారు. అసోంలోని డిబ్రూగఢ్‌లో జరిగిన కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ, విదేశీ ప్రముఖులతో సహా అక్కడికి హాజరైన వారంతా గౌరవ సూచకంగా గమోసా వేసుకున్నారని, అందుకు నిరాకరించిన ఏకైక వ్యక్తి రాహుల్ మాత్రమేనని అన్నారు. దీనిపై బీజేపీతో పాటు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కూడా రాహుల్‌ను తప్పుపట్టారు. అస్సాం సహా ఈశాన్య రాష్ట్రాల సంస్కృతిని రాహుల్ గౌరవించడం నేర్చుకోవాలని, లేదంటే ఆయన ఓట్లు అడగరాదని అన్నారు. ఈ ఏడాది అస్సాం అసెంబ్లీకి ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.


**నేనే ప్రత్యక్ష సాక్షిని.. నిప్పులు చెరిగిన ఖర్గే**

రాష్ట్రపతి విందుకు హాజరైన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తాజా వివాదంపై మండిపడ్డారు. తప్పుడు ప్రచారం ద్వారా రాహుల్ గాంధీ ప్రతిష్టను దెబ్బతీయాలని అధికార పార్టీ శతవిధాలా ప్రయత్నిస్తోందని, అయితే వారి కుతంత్రాలు ఎప్పటికీ ఫలించవని అన్నారు. 'రక్షణ మంత్రి (రాజ్‌నాథ్ సింగ్) కూడా గమోసా ధరించలేదు. బీజేపీ అధ్యక్షుడు (నితిన్ నబిన్) కూడా అంతే. రాహుల్ గాంధీ గమోసా వేసుకుని ఆ తర్వాత తన చేతితో పట్టుకున్నారు. అందుకు నేనే ప్రత్యక్ష సాక్షిని. బీజేపీ మాత్రం గాంధీ ఈశాన్య రాష్ట్రాలను అవమానించారంటూ ప్రచారం చేస్తున్నారు. తప్పుడు ప్రచారం ద్వారా ఆయన ప్రతిష్ట దెబ్బతీసేందు జరిగే ప్రయత్నాలు ఫలవంతం కావు' అని అన్నారు.

**వాళ్లే మాకు క్షమాపణ చెప్పాలి**

రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీకి సరైన గౌరవం ఇవ్వకుండా కేంద్రం అవమానించిందని ఖర్గే విరుచుకుపడ్డారు. ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి పిల్లల వెనుక మూడో వరుసలో రాహుల్‌ను కూర్చోబెట్టారని, కేంద్ర సహాయ మంత్రుల పక్కన కూర్చోబెట్టి తమను అవమానపరిచినందుకు వాళ్లే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## మహాత్మునికి సీఎం చంద్రబాబు ఘన నివాళి




**అమరావతి, (రాజధాని వార్తలు):** ఈ రోజు జనవరి 30 భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహాత్ముని త్యాగాలను, ఆశయాలను స్మరించుకున్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా.. బాపు దేశానికి చేసిన సేవల్ని స్మరించుకున్నారు.

**చంద్రబాబు నాయుడు నివాళి**

'జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. అహింసా విధానంతో కోట్ల మంది దేశ ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్ర్యం సాధించారు. గాంధీజీ బోధనలైన సత్యం, అహింస, శాంతి, సేవ అనే సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ నిత్యం పాటించాలి. స్వదేశీ, మహిళా సాధికారత, గ్రామ స్వరాజ్యం, పేదరిక నిర్మూలన వంటి గాంధీజీ ఆశయాలను నిజం చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దాం' అని సీఎం చంద్రబాబు సోషల్ మీడియా సందేశంలో పేర్కొన్నారు.

**జాతిపితకు మంత్రి నారా లోకేశ్ నివాళి**

'సత్యం, అహింస మార్గాలనే ఆయుధంగా చేసుకుని మన దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ. జాతి సమగ్రత, ఐక్యతను నిలబెట్టేందుకు గాంధీ అనుసరించిన మార్గం అందరికీ ఆదర్శం. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్నాను.' అని నారా లోకేశ్ తన ఎక్స్ సందేశంలో పేర్కొన్నారు.

## తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై ప్రభుత్వానికి సిట్ లేఖ..?

**అమరావతి, (రాజధాని వార్తలు):** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం మరోసారి రాజకీయంగా, పరిపాలనాపరంగా వేడెక్కింది. ఈ సున్నితమైన అంశంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం సర్కార్‌కి కీలక లేఖ రాయడం ఇప్పుడు ఏపీ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

**సిట్ లేఖలో కీలక అంశాలు..**

దర్యాప్తులో తేలిన ప్రాథమిక అంశాలను క్రోడీకరిస్తూ సిట్ బృందం ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఒక లేఖను సమర్పించింది. అందులో ప్రధానంగా ఈ క్రింది అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది.

**జగన్ హయాంలో తప్పిదాలు..**

జగన్ హయాంలో (2019 నుంచి 2024 వరకు) టీటీడీ పరిపాలనలో, ముఖ్యంగా లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి కొనుగోలు ప్రక్రియలో అనేక ఉల్లంఘనలు జరిగినట్లు సిట్ గుర్తించింది. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి నాణ్యత లోపించిందని, అందులో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని సిట్ తన నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం.

**దిద్దుబాటు చర్యలు..**

భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి టీటీడీ అనుసరించాల్సిన కఠినమైన నిబంధనలు, నాణ్యత పరీక్షల నిర్వహణపై కీలక సూచనలు చేసింది. సిట్ పంపిన సుదీర్ఘ లేఖను ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తోంది. పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే అధికారికంగా స్పందించాలని ముఖ్యమంత్రి కార్యాలయం భావిస్తోంది.



**వైసీపీ ప్రచారంపై ఆగ్రహం..**

సిట్ దర్యాప్తులో ఏమీ తేలలేదని, క్లీన్ చిట్ ఇచ్చేసిందని వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఈ తప్పుడు ప్రచారాలు ఉన్నాయని ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.

**భక్తుల విశ్వాసమే పరమావధి..**

ఈ వివాదంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. తిరుమల పవిత్రతను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేస్తోంది. కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ ముడిపడి ఉన్న తిరుమల లడ్డూ విషయంలో తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదు. టీటీడీ ప్రయోజనాలు, హిందూ ధర్మ పరిరక్షణే మా మొదటి ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## మై భారత్ మై వోట్



**పాలకొల్లు, (రాజధాని వార్తలు):** జాతీయ ఓటర్ల దినోత్సవం "మేరా యువ భారత్–మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్" మైభారత్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా మైభారత్ మై వోట్ అనే కార్యక్రమం ఏఎస్ఎన్ఎం గవర్నమెంట్ కాలేజ్ పటానమస్ పాలకొల్లునందు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి మై భారత్ డిస్ట్రిక్ ఆఫీసర్ సుంకర రాము ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ పాదయాత్ర మన ఏఎస్ఎన్ఎం కాలేజ్ నుంచి ప్రారంభమై బస్టాండ్ కూడలి మీదగా కళాశాల వరకు కొనసాగింది అనంతరం సమావేశంలో ముఖ్య అత్యధిక విచ్చేసిన వంటి సుంకర రాము మాట్లాడుతూ ఓటు యొక్క విలువను దానికున్న విశిష్టతను తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని శిథిరమైన మంచి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ హక్కును మనకు రాజ్యాంగం కల్పించిందని ఈ హక్కును సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి మాట్లాడుతూ భావితరాలకు ఓటు అనేది ఒక ఆయుధమని ఈ







ఆయుధంతో మన దేశాన్ని మంచిగా నిర్మించుకునే హక్కు మనకి ఉంది అని తెలిపారు. ఇటువంటి కార్యక్రమంలో మా కళాశాల పిల్లలు పాల్గొనడం మాకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అధ్యాపకులు మరియు యూత్ క్లబ్ నెంబర్లు మై భారత్ వాలంటీర్ కోసూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాపై దాడి ప్రయత్నం వెనుక బొత్స పాత్ర : పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తనపై దాడి ప్రయత్నం వెనుక మాజీ మంత్రి, వైసీపీ నేత బొత్స సత్యనారాయణ పాత్ర ఉందని విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు ఆరోపించారు. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీరు బాగోలేదని.. ఆయన తీరును ఖండిస్తున్నానని పేర్కొన్నారు. తన మీద దాడి చేయడానికే వైసీపీ సభ్యులు కౌన్సిల్‌కు వచ్చారని తెలిపారు. తనపై ముగ్గురు వైసీపీ సభ్యులు దాడికి ప్రయత్నం చేశారని.. అందుకే వారిని సస్పెండ్ చేశామని చెప్పుకొచ్చారు. మేయర్ పోడియం మీదకి దూకి తనపై దాడికి ప్రయత్నించారని.. దాడి చేసిన వారిలో వైసీపీ డిప్యూటీ మేయర్ సతీశ్ కూడా ఉన్నారని తెలిపారు. తనపై దాడి ప్రయత్నం వెనుక బొత్స పాత్ర ఉందని భావిస్తున్నానని చెప్పుకొచ్చారు. బొత్సకు జీవీఎంసీ కౌన్సిల్‌లో సభ్యత్వం లేదని అన్నారు. వైసీపీ వాళ్లు మేయరైన తనను టార్గెట్ చేశారన్నారు. వారు టార్గెట్ చేయాల్సింది



సబ్జెక్టును అని హితవు పలికారు. గీతం భూముల విషయంలో కౌన్సిల్ తప్పు చేయలేదని పీలా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఉమ్మడి జిల్లాలకు వర్తిస్తాయి

### - జర్నలిస్టులు ఆందోళన చెందవలసిన అవసరం లేదు : ఆర్టీసీ ఈడి (ఆపరేషన్) వెల్లడి



**విజయవాడ, (రాజధాని వార్తలు):** విశాఖ జిల్లా, గాజువాక డిఎం ఆర్టీసీ అధికారిక వాట్సాప్ గ్రూప్‌లో జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఏ జిల్లాలో ఇష్యూ అయితే ఆ జిల్లాకే వర్తిస్తాయని అనే అధికారిక మెసేజ్‌ను ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు ఆర్టీసీ ఈ.డి.(ఆపరేషన్) అప్పలరాజు దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాక వాట్సాప్‌లో పాస్ ఇష్యూ అయినా జిల్లా సరిహద్దు దాటితే రాష్ట్ర పాసులకు 1/3 లేదా జిల్లాకు సంబంధించిన పాస్‌లు అయితే పూర్తి టికెట్‌ను ఇవ్వవలసింది ఆ వాట్సాప్‌లో డిఎం కండక్టర్లను ఆదేశించి ఉన్నారు. ఆర్టీసీ అధికారిక వాట్సాప్ మెసేజ్ ఫోటోను ఈ.డి.కి ఏ.పి.ఎం.పి.ఏ. నాయకులు ఈడికి చూపించారు. వారు వెంటనే స్పందించి ఇది కరెక్ట్ కాదు, జర్నలిస్టుల ఫ్రీ బస్సు పాసులు ఉమ్మడి జిల్లాకు చలామణి అవుతాయని ఆర్టిసి విశాఖ రీజినల్ మేనేజర్ కి ఫోన్ చేసి తెలుపుతూ జర్నలిస్టు మిత్రులతో సమస్య రాకుండా చూడవలసిందిగా ఆదేశించారు. గాజువాక డిపో వెబ్‌సైట్లో ఉన్న ఆ సమాచారాన్ని తొలగించవలసిందిగా పేర్కొన్నారు. ఇంకా విశాఖ జిల్లా పరిధిలో ఈ రకమైన సమస్యలు తలెత్తితే ఆర్టీసీ ఆర్ఎం 9959225580 లేదా డిప్యూటీ సిటిఎం 9959225582 కు ఫిర్యాదు చేయవచ్చని ఆర్టీసీ ఈ.డి. పేర్కొన్నారు. ఆర్టీసీ ఈడిని కలిసిన వారిలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పసుపులేటి చైతన్య, నాయకులు ఆర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ అక్రిడేయన్స్

**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఐ & పిఆర్ ఏపి, ప్రధాన కార్యాలయం పరిశీలించిన కొన్ని వార్తాపత్రికలు, పీరియాడికల్స్ విషయంలో ఎస్ఎంఏసి (29-01-2026) జరిగిన సమావేశంలో ఎస్ఎంఏసి కమిటీ విభేదించినట్లు దృష్టికి వచ్చింది. అయితే, ఐ & పిఆర్ శాఖ పరిశీలించిన మిగిలిన అన్ని వార్తాపత్రికలు, పీరియాడికల్స్‌ను ఎస్ఎంఏసి ఆమోదించింది. కాబట్టి, వీరికి సంబంధించిన అక్రిడిటేషన్ కార్డులు త్వరలో (కొద్ది రోజుల్లో) వస్తాయని తెలిసింది.

# గొల్లగూడెం శివాలయాన్ని సందర్శించిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి




**ఎటపాక, (రాజధాని వార్తలు):** 2027వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ఎటపాక మండలంలో పుష్కర ఘాట్ల పరిశీలనకై వచ్చిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్‌ని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు త్రిపుర పెంటవీడు పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గోదావరి ఒడ్డున ఉన్న ఎంతో ప్రాచీనమైన కాకతీయ రాజులు ప్రతిష్టించిన శివాలయాన్ని సందర్శించమని కోరగా వెంటనే స్పందించిన పిఓ అధికారులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారికి స్థానిక నాయకులు బాచినేని మల్లేశ్వరరావు, దుద్దుకురి సతీష్, బలుసు సునీల్, రావి విజయ్, స్థానిక మత్స్యకారులు ఆలయ ప్రాముఖ్యత గురించి మరియు గొల్లగూడెం ప్రధాన రహదారి నిర్మాణం నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేయమని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన పిఓ భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న ఈ ఆలయంను అభివృద్ధి చేస్తాం అని నూతన ఘాట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి అని అధికారులను ఆదేశించారు. బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగానికి పిఓ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల ఎమ్మార్వో మరియు ఎంపీడీవో స్థానిక నాయకులు నలజాల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మరియు తదితరులు ఉన్నారు.

# కరప మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముద్రగడ రమేష్




**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్ కరప మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముద్రగడ రమేష్ గురువారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కరప శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే నానాజీ తనయుడు పంతం సందీప్, ముద్రగడ రమేష్, బండారు మురళి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అక్కడి నుంచి బైకులు, ట్రాక్టర్లు, కార్లతో ర్యాలీ నిర్వహించి కరప మార్కెట్ సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే పంతం నానాజీ, సందీప్, ముద్రగడ రమేష్ కేక్ కట్ చేశారు. యాళ్ల వీర వెంకట సత్యనారాయణ (పండు), భోగి రెడ్డి కొండబాబు, తదితర నాయకులు, కార్యకర్తలు, గజమాల వేసి అభినందనలు తెలిపారు. పెనుగుదురులో రెడ్డిపల్లి భాస్కర్ గజమాలతో సత్కరించారు. పెనుగుదురు సెంటర్‌లో జనసేన వీర మహిళలు గుబ్బల భవాని హారతులు అర్పించి ఆశీర్వదించారు. అనంతరం నడగుదురులో కరప మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముద్రగడ రమేష్‌ను, నూతన సభ్యులను ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రమాణ స్వీకారం చేయించారు. పంతం నానాజీ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ రైతులకు అండగా ఉండాలని, ఆపదల్లో ముందుండి ఆదుకోవాలని, గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలని, ప్రైవేటు దళారుల చేతిలో



పడకుండా ప్రభుత్వం అందుబాటులో ఉండాలన్నారు. మార్కెట్ కమిటీలో 21 కోట్ల రూపాయల నిల్వ ఉందని, రైతులకు, రోడ్ల మరమ్మత్తులకు ఉపయోగించి సేవ చేయాలని సూచించారు. చైర్మన్ ముద్రగడ రమేష్ మాట్లాడుతూ జనసేన అధినాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రబ్బర్ చెప్పులు వేసుకున్నవారిని నాయకులను చేస్తానన్నారని, ఎమ్మెల్యే పంతం నానాజీ తన్ను చైర్మన్‌గా చేయడంతో నిరూపించారని తెలిపారు. ఎమ్మెల్యే పంతం నానాజీకి, పవన్ కళ్యాణ్‌కి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి...!

## - అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్‌లు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** అధికారులు సమన్వయంతో పనిచేసి మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసి సిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)లు పిలుపునిచ్చారు. పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో ఫిబ్రవరి 13 నుండి 18వ తేదీ వరకు జరగనున్న మహా శివరాత్రి ఉత్సవాలు నిర్వహణపై ఆలయ ఈవో బళ్ళ నీలకంఠం, ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్ మోహన్‌ల ఆధ్వర్యంలో పెద్దాపురం ఆర్డీవో కె శ్రీ రమణి అధ్యక్షతన గురువారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) లు విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివరాత్రి మహోత్సవంలో అధికారులు చేపట్టాల్సిన ఏర్పాట్ల అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించి వారు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా శివరాత్రి ఉత్సవాలకు లక్షలాదిగా హాజరు కానున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులకు సహకరించి, ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. డిసి సిబి చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ వీఐపీ దర్శనాలకు మాత్రమే ప్రాధాన్యత కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా స్వామి వారి దర్శనాలకు విచ్చేసే సామాన్య భక్తుల దర్శనాలకు ప్రాధాన్యతను కల్పించి అధికారులు ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. ఇంకా సమావేశంలో క్యూ లైన్‌ల ఏర్పాటు, భక్తుల పవిత్ర స్నానాలకు పుష్కరిణి, గోదావరి కాలువల ఘాట్ల వద్ద ప్రత్యేక భద్రత చర్యలు, విద్యుత్ దీపాల ఏర్పాటు, వాలంటీర్ల సేవలు, భక్తులకు సేవా కార్యక్రమాలు ఏర్పాటు, పోలీస్ బందో బస్తు ఏర్పాటు, వాహనాల పార్కింగ్, దుకాణాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కె చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎ శ్రీ విద్య, సీఐ ఎ కృష్ణ భగవాన్, ఇరిగేషన్ జేఈ షైనీ, అగ్నిమాపక ఎస్ ఐ ప్రసాద్, కూటమి నాయకులు బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, బలుసు వాసు, అందుగుల మణి కుమారి, నూనె రామారావు, వల్లూరి దొరబాబు, పిట్టా జానకి రామారావు, అత్తిలి కృష్ణ, తుమ్మల ప్రసాద్, ముత్యం రాజబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు చీమలకొండ వీరభద్ర ప్రసాద్, తాతపూడి అరుణ్ వంశీ, గోల్తి సత్యనారాయణ, కంచర్ల సుష్మా మోహిని, కొండపల్లి సత్యవాణి, మానవ హక్కుల సంఘం నాయకులు నూతలపాటి అప్పలకొండ, బిక్కిన పరమేశ్వర సాయి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ వివాదాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం : జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి

## - పారదర్శకంగా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన - క్షేత్రస్థాయి అధికారులకు బొబ్బిలిలో ప్రత్యేక శిక్షణ - తప్పులు లేని పాస్ పుస్తకాల పంపిణీయే లక్ష్యం







**బొబ్బిలి/ విజయనగరం, (రాజధాని వార్తలు):** భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, జిల్లాను వివాదరహితంగా తీర్చిదిద్దడమే యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి స్పష్టం చేశారు. భూముల రీ-సర్వే ప్రక్రియలో దొర్లిన పొరపాట్లను సరిదిద్ది, రైతులకు భరోసా కల్పించేందుకు చేపట్టిన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గురువారం బొబ్బిలి కళాభారతిలో రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో జరిగిన సర్వే లోపాల వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను గమనంలో ఉంచుకుని, ఈసారి అత్యంత పారదర్శకంగా రికార్డులను ప్రక్షాళన చేయాలని ఆదేశించారు. "ప్రభుత్వం మనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, రికార్డులను మనమే సరిదిద్దుకోవాలి. క్షేత్రస్థాయిలో వీఆర్వో, సర్వేయర్లు సంయుక్తంగా ప్రతి భూమిని పరిశీలించి, రైతులతో నేరుగా మాట్లాడి ఇ-కేవైసీ పూర్తి చేయాలి. వివరాలన్నీ నూటికి నూరు శాతం ఖచ్చితంగా ఉన్నాయని నిర్ధారించుకున్నాకే పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రింటింగ్‌కు పంపాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొదటి, రెండు దశల్లో ఇప్పటికే 499 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయి, పోర్టింగ్ జరిగిన 423 గ్రామాల్లో 2.03 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ గ్రామాలకు చెందిన పాస్ పుస్తకాల్లో పెద్ద ఎత్తున తప్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. అలాగే ఆ తరువాత జరిగిన రీసర్వే లో కూడా తప్పులు జరగడం శోచనీయమని పేర్కొన్నారు. సుమారు 8,015 పాస్ పుస్తకాలకు గాను, ఇంకా 3,896 పుస్తకాలను సరిదిద్దాల్సి ఉందన్నారు. తప్పులు సరిదిద్ది ఫిబ్రవరి 10 లోగా పంపిణీ చేయాలని ఆదేశించారు. రెవెన్యూ రికార్డుల్లో తప్పులన్నిటినీ సరిదిద్దాల్సిన గురుతర బాధ్యత ప్రస్తుతం రెవెన్యూ అధికారులపై ఉందన్నారు. ఈ ప్రక్రియను ప్రహసనంలా కాకుండా, అంకితభావంతో పూర్తి చేసి, ప్రతి నెలా 2 నుంచి 9వ తేదీ మధ్య విడతల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని పూర్తి చేయాలని సూచించారు. తప్పులు సరిదిద్దే ప్రక్రియలో పాటించాల్సిన ఆరు నిబంధనలను వివరించారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను కలెక్టర్ వివరించారు. రెవెన్యూ క్లినిక్‌లకు వచ్చే అర్జీలను సత్వరమే పరిష్కరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని కోరారు. జిల్లాలో చాలా భూ సమస్యలకు కారణమైన జాయింట్ ఎల్పీఎంలను సరిదిద్దాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మాట్లాడుతూ, పాత పాస్ పుస్తకాల్లో దాదాపు చాలా వరకు తప్పులు ఉన్నట్లు గుర్తించామన్నారు. తొలుత డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఇచ్చి, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే తుది రికార్డులు రూపొందించాలని సూచించారు. తప్పులను సరిదిద్దే అవకాశాన్ని తాజాగా ప్రభుత్వం తాసిల్దార్లకు, ఆర్డీవోలకు కల్పించిందని చెప్పారు. క్షేత్ర స్థాయిలో వాస్తవాలను పూర్తిగా పరిశీలించి, ఖచ్చితమైన వివరాలను నమోదు చేయాలని సూచించారు. రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చే సమస్యలను 10 రోజుల్లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఇచ్చే పాస్ పుస్తకాల్లో ఒక్క తప్పు కూడా దొర్లకూడదని ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను సవరించే బాధ్యతను పిపిటి ద్వారా జేసి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఎం.రామ్మోహన్, సర్వే శాఖ ఏడి విజయ కుమార్, బొబ్బిలి డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, సర్వేయర్లు, విఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

# కోవ్వూరు తహసీల్దారు కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పరామర్శ




**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు మండల తహసీల్దారు సిహెచ్ సుబ్బయ్య సతీమణి చలంచర్ల స్వాతి పార్థవదేహానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పూలమాల వేసి తీవ్ర ప్రగాఢ సంతాపం తెలిపి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ మండలం ధనలక్ష్మి పురంలోని తహసీల్దారు నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మృతురాలి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సుబ్బయ్య కుటుంబానికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. తహసిల్దార్ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పెన్నా డెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, పడుగుపాడు టిడిపి ఇన్చార్జ్ జెట్టి మదన్ రెడ్డి మరియు టిడిపి నాయకులు విన్నకోట రాఖీ, టీడీపి నేతలు తదితరులు ఉన్నారు.

# పవిత్ర తిరుమల లడ్డును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న చంద్రబాబు : జమ్మలమడక నాగమణి

**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** తిరుమల పవిత్ర లడ్డు ప్రసాదంలో జంతు కొవ్వు కలిపారని ఏపీ సీఎం చంద్రబాబు ప్రాచుర్యం చేసిన అబద్ధాన్ని సిబిఐ సిట్ పూర్తిగా ఖండించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆమె మాట్లాడుతూ జంతు కొవ్వుతో లడ్డును అపవిత్రం చేశారన్న చంద్రబాబు వ్యాఖ్యలు అసత్యం, నిరాధారం అని దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థే తేల్చింది. దీంతో ఆయన కుటిల రాజకీయ నాటకం మరోసారి బట్టబయలైంది" అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా కూటమి నేతలు వ్యవహరించడం ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు వ్యాఖ్యలతో ఆ రోజునుంచి నేటివరకూ టిడిపి అనుకూల మీడియా, కొంతమంది స్వామిజీలు కూడా మాజీ సీఎం వైఎస్ జగన్‌పై నిరాధార ప్రచారం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా అంశంపై పవన్ కళ్యాణ్ పాచిపోయిన లడ్డూలు అంటూ చేసిన వ్యాఖ్యను స్మరింపజేస్తూ అన్ని లడ్డూలు ఒకేలా ఉండవు. కానీ తిరుమల లడ్డూ మాత్రం మహాప్రసాదం దానిపై రాజకీయాలు చేయడం పాపం అని ఆమె మండిపడ్డారు. తిరుమల మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఆనాటి ఫోటోషూట్‌ను కూడా ఆమె ఉదహరిస్తూ, రాజకీయ వినియోగం కోసం పవిత్రతను అపహాస్యం చేశారని విమర్శించారు. జగన్, వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలపై చేసిన అసత్య ఆరోపణలు, దుష్ప్రచారాలు ఇప్పుడు పూర్తిగా కొట్టివేయబడ్డాయని చెప్పారు. కిరాక్ ఆర్‌పి వంటి నీచమైన పెయిడ్ ఆర్టిస్టులు కూడా లడ్డు అంశంపై లేని రాద్ధాంతం సృష్టించారని ఆమె ధ్వజమెత్తారు. చంద్రబాబు తప్పుడు వ్యాఖ్యలను ఖండిస్తూ అప్పుడే వైవి సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించారని, కోర్టు వ్యాఖ్యలు చంద్రబాబుకే చెంపపెట్టు చేశాయని ఆమె వ్యాఖ్యానించారు. సిబిఐ సిట్ ఫైనల్ ఛార్జ్‌షీట్‌లో కూడా చంద్రబాబు అనుచరులు చేసిన లడ్డు అసత్యప్రచారం పూర్తిగా తప్పని తేలిందని తెలిపారు. రాజకీయ లాభం కోసం దేవుళ్లను కూడా వదలని చంద్రబాబు ఇప్పటికైనా ప్రాయశ్చిత్తంగా ప్రజల ముందుకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నెయ్యి సరఫరాలో కల్తీ వ్యవహారానికి తెరతీసింది చంద్రబాబు ప్రభుత్వమేనని, 2019 ఫిబ్రవరి 18న 94 వేల కేజీల నెయ్యిని కిలో రూ.291కు కొనుగోలు చేసిన దాఖలాలు ఉన్నాయని, అప్పట్లో హర్ష డైరీగా ఉన్న ఆ సంస్థ ఇప్పుడు భోలే బాబా డైరీ పేరుతో పని చేస్తోందని వివరించారు. ఆ డైరీ నుంచి వచ్చే నాణ్య తలేని నెయ్యిని 2022లోనే జగన్ ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్ చేసిందని జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు.

# నిబద్ధత గల కార్యకర్తల కృషి ఫలితంగానే టిడిపికి 164 సీట్లు వచ్చాయి

**- ఐకమత్యంగా ఉండండి, ప్రతిపక్ష పార్టీల విమర్శలకు దీటుగా సమాధానం చెప్పండి - పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అక్రమ కేసులకు గురై జైళ్ళ కెళ్ళిన కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది - కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి - ప్రజా సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే ప్రతి మండలంలో కార్యాలయాల ఏర్పాటు - పార్టీకి చెడ్డ పేరు తెచ్చే పనుల కోసం అధికారులపై ఒత్తిడి తేవద్దు - ప్రజా సమస్యల పరిష్కార విషయంలో అధికారులు నాయకులకు సహకరించాలి - ప్రతి మండలంలో నెలకోసారి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి పార్టీని సంస్థాగతంగా బలవబతం చేస్తాను - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలి - కోవూరు మండల టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**కోవూరు, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి నారా లోకేష్‌ల స్ఫూర్తితో కార్యకర్తలు పని చేయాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ వారానికోసారి గ్రామస్థాయిలో... నెలకోసారి మండల స్థాయిలో నాయకులను సమన్వయం చేసుకొని కార్యకర్తల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని గ్రామ మండల పార్టీ అధ్యక్షులకు సూచించారు. గ్రామ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన నాయకులు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలన్నారు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని టిడిపి నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆదేశించారు. గత వైసిపి పాలనలో అక్రమ అక్రమ కేసులు ఎదుర్కొని జైళ్ల కెళ్లిన కార్యకర్తలకు పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. నిబద్ధతగల కార్యకర్తల కృషి ఫలితంగానే 2024లో తెలుగుదేశం పార్టీ 164 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆత్మీయ సమావేశంలో చంద్రన్న భీమా గురించి ప్రస్తావించిన నాయకులకు ఆమె సమాధానమిస్తూ అనారోగ్య బాధితుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానవత్వంతో స్పందిస్తూ కోవూరు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 7 కోట్ల రూపాయలు సహాయం చేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నాయకులకు సహకరించాలని ఆమె అధికారులకు ఆదేశించారు. పార్టీకి చెడ్డ పేరు తెచ్చే అక్రమ గ్రావెల్ ఇసుక తవ్వకాలకు సంబంధించిన పనుల కోసం అధికారులపై ఒత్తిడి తేవద్దని నాయకులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలైన అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, మత్స్యకార సేవలలో తదితర సంక్షేమ పథకాలు మరియు కోట పేపర్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత గ్రామ గ్రామాన జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకులు మరియు కార్యకర్తలను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కోవూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో త్వరలోనే పార్టీ కార్యాలయాలు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రకటించారు. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు హితోపదేశం చేశారు. కార్యకర్తలతో సహకరించే విధంగా మండల స్థాయిలో సమావేశం ఏర్పాటు చేసి సచివాలయ సిబ్బందికు దిశా నిర్దేశం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన ఇంటి తలుపులు ఎప్పుడు తెరిచే ఉంటాయన్నారు. నాయకులు, కార్యకర్తలకు ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనతో వచ్చి చెప్పుకోవచ్చు అని సూచించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తేవాలని తాను ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అలకలు వీడి నాయకులు అందరూ ఐకమత్యంగా తనకు అండగా ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి టిడిపి నాయకులు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, కోవూరు టిడిపి మండల అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంత మల్లారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, జెట్టి మదన్ రెడ్డి, సాగునీటి సంఘం అధ్యక్షులు అతిపల్లి శివారెడ్డి, జిల్లా టిడిపి కార్యదర్శి యాకసిరి వెంకటరమణ రమణమ్మ, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, టీడీపీ సీనియర్ నేత విన్నకోట రాఖీ, నాటక రాణి వెంకట్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ముసలి సుధాకర్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ లతో పాటు టిడిపి యూనిట్, క్లస్టర్ మరియు బూత్ కమిటీ కన్వీనర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా కోవూరును తీర్చిదిద్దుతాను

**- కోవూరు పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి - పట్టణంలో 23 లక్షల వ్యయంతో సిసి రోడ్ల ప్రారంభోత్సవం - 84 లక్షలతో రెండు విలేజ్ హెల్త్ సెంటర్ల నిర్మాణం, 89 లక్షలతో శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాల మరమ్మతులు - 20 నెలల్లో మౌలిక సదుపాయలు కల్పించేందుకు 6 కోట్ల 50 వెచ్చించాం - 50 లక్షలతో లక్షలతో పీటర్స్ కెనాల్‌పై బ్రిడ్జి నిర్మాణం చేసి దశాబ్దాల కోవూరు ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాం - కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలు మారుస్తున్నాయి : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**


**కోవూరు, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ఒకవైపు ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందిస్తూనే.. మరోవైపు డ్రైన్లు, సిసి రోడ్లు మరియు తాగునీరు లాంటి మౌలిక వసతుల కల్పనలోతో గ్రామాల రూపురేఖలు మారుస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు పట్టణంలోని 13 వ వార్డులలో 18 లక్షలతో 14 వార్డులో 15 లక్షలతో సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్థానిక నాయకులు కార్యకర్తలుఅపూర్వ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ 20 నెలలకు ముందు ఎక్కడ చూసినా గుంతల రోడ్లు, అస్తవ్యస్తమైన డ్రైనేజ్ వ్యవస్థతో వున్న కోవూరు పట్టణం నేడు అభివృద్ధి దిశగా పయనిస్తుందన్నారు. కూటమి వచ్చాక విపిఆర్ ఫౌండేషన్ ద్వారా "క్లీన్ కోవూరు" పేరిట డ్రైనేజ్ కాలువలలో సిల్ట్ క్లియరెన్స్ నుంచి మొదలు పెట్టి దశల వారీగా రోడ్లు, డ్రైన్లు లాంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అభివృద్ధిలో కోవూరును అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. కోవూరు అంటే అభివృద్ధికి చిరునామా అనిపించేలా కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 20 నెలల్లో వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించిన 1 కోటి 76 లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మించుకున్నామన్నారు. డ్రైన్లు మరియు తాగునీటి అవసరాల కోసం 1 కోటి 08 లక్షలు వెచ్చించామన్నారు. దశాబ్దాల తరబడి కోవూరు వాసులు ఎదుర్కుంటున్న ట్రాఫిక్ సమస్యను పీటర్స్ కెనాల్‌పై 50 లక్షలతో బ్రిడ్జ్ నిర్మించి పరిష్కారించిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసారు. 84 లక్షలతో రెండు విలేజ్ హెల్త్ సెంటర్లు, 89 లక్షలతో శిథిలావస్థకు చేరిన కోర్టు భవనాల మరమత్తులు ఇలా ఒక్క కోవూరులోనే దాదాపు 6 కోట్ల 50 లక్షలతో చేసిన అభివృద్ధి పనులను ఆమె ప్రస్తావించారు. మరో 58 లక్షలతో కోవూరు చెరువు కట్ట అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా అర్హత పొందేందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించి కోవూరు పట్టణాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసి జిల్లాలోనే ఒక మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. గత ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘ నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 15వ ఆర్థిక సంఘానికి చెందిన ప్రతి రూపాయి అభివృద్ధికి వెచ్చిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలు మార్చాయన్నారు. ప్రజల ఆదరాభిమానాలే తనకు కొండత బలమని ప్రజలకు ఏ సమస్య వున్నా నేరుగా తన వద్దకు వస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సీనియర్ నాయకుల సలహాలు, సూచనలను తీసుకొని కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీహరి రెడ్డి, పెన్న డెల్టా చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి, స్థానిక సర్పంచ్ యాకసిరి విజయమ్మ, ఎంపీపీ తుమ్మల పార్వతి, టిడిపి మండల అధ్యక్షుడు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి,జిల్లా పార్లమెంట్ టీడీపి కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఇంతా మల్లారెడ్డి,కాటం రెడ్డి కృష్ణా రెడ్డి, అత్తి పల్లి శివ ప్రసాద్ రెడ్డి, యర మా కల రమణా రెడ్డి జిల్లా టిడిపి కార్యదర్శి యాకసిరి వెంకట రమణమ్మ, టీడీపి నాయకులు విన్నకోట రాఖీ, మైనార్టీ టీడీపి నేత పిరోజ్,, పామంజి శ్రీనివాసులు, కొమరి ఆది నారాయణ, టిడిపి యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీ కన్వీనర్లు గాదిరాజు అశోక్, గాది రాజు సుధాకర్, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉంటాం

**- 11 డిమాండ్ల సాధనకు ప్రభుత్వం ద్వారా కృషి - ఫెడరేషన్ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన**

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేయడంతో పాటు తమ పరిధి మేరకు అండగా ఉంటామని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి (ఎన్ఎజె) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.నారాయణలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండో రోజు గురువారం కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఏపీ ఎన్జీవో హోంలో అత్యంత ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వీరు పలువురు జర్నలిస్టులకు నూతన సభ్యత్వకార్డులు అలాగే రెన్యూవల్ కార్డులు వాహనాలకు సంబంధించి యూనియన్ పేరుతో ఉన్న స్టిక్కర్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో వీరు మాట్లాడుతూ గత ఏడాది 600 మంది తమ యూనియన్ లో సభ్యత్వ నమోదు చేయించుకున్నట్లు చెప్పారు. అనకాపల్లి అల్లూరి జిల్లాల్లో కూడా త్వరలో నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ప్రధానమైన 11 డిమాండ్ల సాధనకు తమ రాష్ట్ర కార్యవర్గం ద్వారా కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ త్వరలోనే అక్రిడేషన్లు అందనున్నాయని అలాగే ఇళ్ల స్థలాలు పెన్షన్ వంటి సదుపాయాల కోసం కూడా కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని డిమాండ్లు సాధించుకోవడం జరిగిందన్నారు. వారం రోజులు పాటు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కావున వర్కింగ్ జర్నలిస్టులు అందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేసుకోవాలని అలాగే పాత సభ్యులు రెన్యువల్ కార్యక్రమాన్ని ముగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షులు పి నారాయణ్, విశాఖ జిల్లాకార్యదర్శి జి. శ్రీనివాస రావు, ఏపీబీజేఏ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి కింతాడ మదన్, స్మాల్ పేపర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొబ్బర ప్రసాద్, సంయుక్త కార్యదర్శి రాజశేఖర్, వై రవి కుమార్, రాజేష్, ప్రసాద్, కన్నబాబు, ఆశాలత, రమేష్ తదితరులతోపాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఘనంగా భీష్మ ఏకాదశి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పప్పుల వీధిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి దేవస్థానము నందు భీష్మ ఏకాదశి శుభ పర్వదిన సందర్భంగా 80 మంది దంపతులచే సామూహిక శ్రీ రమాదేవి వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి వ్రత కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. వ్రతంలో పాల్గొన్న దంపతులకు స్వామివారి వెండి ప్రతిమ ఇవ్వడం జరిగింది మరియు అన్నవరం నుండి తెప్పించినటువంటి రవ్వ ప్రసాదం మరియు బంగి ప్రసాదం ఇవ్వడం జరిగింది. తదుపరి 500 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. పై కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ యొక్క కార్యక్రమం 34 మంది ఉభయకర్తలు కలసి జై శ్రీ రామ హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో జరిగింది . దేవస్థాన కార్యనిర్వాహన అధికారికి కమిటీ సభ్యులకు మా భక్త బృందం తరపున ధన్యవాదాలు తెలియజేయడమైనది.

# సంపాదకీయం

## నీకు ఎవరూ లేరు, ఇక భయం లేదు!

విరామ చిహ్నాలను తన్నిపారేసి, అవునూ కాదని నానుస్తూ, దీర్ఘంగా అర్థరాహిత్యాన్ని మోస్తూ పాకుతున్న వెయ్యి కాళ్ల కీటకాల్లా కనపడతాయి కాఫ్కా వాక్యాలు (కానీ ఏ ఒక్క అక్షరమూ నిరర్థకం కాదు). పదం పక్కన పదాన్ని దీక్షగా కూర్చోపెట్టి, పాఠకుడి చుట్టూతానే వాడి ఆజన్మాంత కారాగారవాసాన్ని కడుతూ, వాణ్ణి ముట్టడించేందుకు పటిష్టంగా నిర్మాణమవుతున్న కోటలు అనిపిస్తాయి కాఫ్కా కథలు. తన అస్తిత్వం బందీ కాబడిందని గ్రహించటం మానేసిన మనిషి ఇష్టంగా ఇరుక్కుపోయి, సంతోషంగా ఇబ్బందిని అనుభవిస్తూ వస్తున్న శిక్షాగృహాల నమూనాలు కూడా ఆ కథలు. ఆ శిక్షాగృహాల గోడలను పగులగొట్టుకోవటానికి ఉపయోగపడే పదునైన గొడ్డళ్ళు కూడా ఆ కథలే. కాఫ్కా రచనలు పాఠకులను ఈ భూమ్మీంచి కాస్త ఎత్తులో ఉపరిభ్రమణం చేయిస్తూ మానవ జీవిత అస్తిత్వాన్ని, దాని నుండి విడివడి, కొంచెం పైనుండి గమనించేట్టు చేస్తాయి. "అదిగో! అది నీ బందీఖానా. నీవు అక్కడ బ్రతకవలసిందే, పై అప్పీలు చేసుకునే వీలు కూడా నీకు లేదనే తీర్పు ఇచ్చేశారు" అనే హెచ్చరికా చేస్తాయి. అయితే ఆ శిక్షను మోసుకుని ఇక్కడకు వచ్చిపడ్డ మనిషి ఏం చెయ్యాలి? మామూలుగా ఏం చేస్తుంటాడుట? తనకు విధించిన తీర్పును ఎదిరించే ప్రయత్నంలో రకరకాల వాదనలు చేస్తూ (ఏ "వాదమై' 'నా వీగిపోయేదే), తన వాదమే తన అస్తిత్వం అని చెప్పుకుంటుంటాడు. 'మెటమార్ఫసిస్' కథలో గ్రెగర్ సంసా యాంత్రిక జీవితంతో విసిగి, మానవుడిగా తన ఉనికి అర్థరహితం కాకూడదనుకున్న మెలకువ తెచ్చుకున్న కీటకంగా మేలుకుంటాడు. 'ద జడ్జిమెంట్' అనే కథలో జార్జ్ తన 'జీశ్రీతివనిజీబితినీని వేదన'కు మందుగా పని చేసేది వివాహమా, రచనా వ్యాసంగమా అనే సందిగ్ధతలో తలమునకలవుతుంటే, తండ్రి "ఏట్లో దూకిచావు" అనే తీర్పు ఇస్తాడు. 'ద ట్రయల్' నవలలో జోసెఫ్ కె.సాదాసీదా బ్యాంకు ఉద్యోగిగా గానుగ ఎద్దులా తలవంచి బతికేస్తుంటే చెయ్యని పాపానికి ఒకరోజు పొద్దున్నే కోర్టు మనుషులొచ్చి "నిన్ను అరెస్ట్ చేస్తున్నాం" అంటారు. 'ద కాసల్' నవలలో ఐ. మానవసంచారం, ఎటువంటి ఆఫీస్, ఏ పై అధికారీ లేని ఊరుకు లాండ్ సర్వేయరుగా బదిలీ చేయబడతాడు. ఇలా కాఫ్కా పాత్రలకు శిక్షలు పడుతుంటాయి, కానీ వారి నేరం ఏమిటన్నది వారికి ఎవరూ చెప్పరు. న్యాయం కోరుతూ ఎటు పోవాలో ఎవర్ని కలవాలో తెలియదు. అసలు న్యాయస్థానం ఎక్కడుందో దానికి ప్రవేశం ఎలానో తెలీక గిజగిజలాడతారు. కాఫ్కా సున్నితమైన మనసు మీద ప్రతి ప్రభావమూ అత్యంత గాఢంగా పడేది. తీవ్ర మనస్తత్త్వ చింతన చేసేవాడు కాబట్టి తనను తాను ఏ పక్షపాతం లేకుండా విశ్లేషణ చేసుకునేవాడు. ఈ కారణంతోనే నిజజీవితంలోని సంఘటనలను, వ్యక్తులను కాఫ్కా ఉన్నదానికంటే చాలా తీక్షణంగా కథల్లో చిత్రించాడు. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాను అని కాఫ్కా చెప్పినపుడు, "ఆ పిల్ల కుచ్చుల జాకెట్ ఏదో వేసుకొని ఉంటుంది, ఆ యూదు ఆడవాళ్ల వేషాలివన్నీ. నీవు వెంటనే పడిపోయి ఆ పిల్లతో పెళ్లి అనేస్తున్నావు" అన్న తండ్రి మాట, 'ద జడ్జిమెంట్' కథలో "ఏట్లో మునిగి చావు" అయింది. కఠినుడైన కథలోని తండ్రి నిజానికి కాఫ్కా స్వంత అంతరంగమే. వాస్తవ జీవితంలోని ప్రేరకాలను "ఇవి అసంబద్ధం" అనిపించే తీవ్రతతో రచనలోకి తేవడమే కాఫ్కా క్రాఫ్ట్. ఆ ప్రేరకాల ప్రభావాన్ని పెను బూతద్దంలో చూపిస్తూ భయోపేతంగా నిలబెడుతూనే, మరోవైపు ఇది కేవలం పీడకల అని రద్దు చేయడం కాఫ్కా కళ. అతని కథల్లోని వివిధ పాత్రలన్నీ తన అంతః చేతనలోంచి వచ్చినవే. నేరభావన, తిరగబడాలనే తత్త్వం ? మనిషి అంతఃకరణ అనే నాణానికి ఇరుముఖాలుగా చూపిస్తాడు. "నేను ఏ పాపం ఎరుగను అని ఎప్పుడూ అనుకోకు", "దేవుడి చికాకుకు రూపాలం మనం, మనకు నిష్కృతి లేదు", ఈ రెండూ కాఫ్కా వాక్యాలే. సగటు మనిషికి న్యాయం ఎంత అలభ్యమో 'బిఫోర్ ద లా' అనే కాఫ్కా స్కెచ్‌లో ఉంది. న్యాయగృహం ఎదుట ఒక కాపలావాడు నిల్చునుంటాడు. ఒక మనిషి అక్కడకు వచ్చి నన్ను లోపలికి వెళ్లనివ్వు అంటాడు. ద్వారపాలకుడు "ఇప్పుడు కాదు" అంటాడు. అలా ఏళ్లతరబడి పదే పదే ద్వారపాలకుడిని "నేను లోపలకు పోవచ్చా? పోవచ్చా?" అని అడుగుతునే ఆ పాత్రకు వార్ధక్యం, అంతిమ ఘడియలు వచ్చేస్తాయి. చివరకు చుట్టూ చీకటి పడిపోయింది అని మూసి ఉన్న ఆ ద్వారపు సందులోంచి ఇవతలకి కనపడుతున్న వెలుగు వల్ల తెలుస్తుంది. వంగిపోయి క్షీణించిన ఆ మనిషి కాపలావాడిని అడుగుతాడు, "ఇక్కడ లోపలికి అనుమతి అడుగుతూ నేను తప్ప ఇంకెవరూ ఎందుకు రాలేదు?" అని. ఈ ముసలోడు మరో అరక్షణంలో ఎలాగూ చనిపోతాడని దయతలచి ఆ కాపలావాడు, "ఈ ద్వారం ఉన్నది కేవలం నీకోసం మాత్రమే, మరెవరూ ఇక్కడకు వచ్చే అవకాశం లేదు, కానీ నీవు ఈ తలుపులు దాటే వీలు లేదు, నిన్ను అనుమతించే అధికారం నాకూ లేదు," అని ఆ ముసలి చెవిటి చెవిలో గట్టిగా అరిచి చెప్తాడు. ఆ కనపడే ద్వారం దాటగలిగితే తమకు న్యాయమూ, పరమ స్వేచ్ఛారూపమైన అస్తిత్వమూ దొరుకుతాయని కాఫ్కా పాత్రల నమ్మకం. కానీ లోపలకు పోయే అనుమతి వాళ్లకు ఎప్పటికీ దొరకదనీ తెలిసిన నిస్సహాయులు వారు. షోపెన్‌హోవర్ ద్వారా కాఫ్కా పైన ఉపనిషత్తుల ప్రభావం ఉండే అవకాశం లేకపోలేదు. అతని డైరీలు ఉత్తరాల్లో అందుకు ఆధారముంది. జిజ్ఞాసువుగా ఎంత దూరం వెళ్లగలడో వెళ్ళాడు. క్రిస్టియానిటీ అయినా జుడెయిసమ్ అయినా ఉపనిషత్తులైనా ఏం చెబుతున్నాయో విన్నాడు, అంతవరకే. అవి ఉన్నది అని చెప్పిన ఆ పరమసత్యాన్ని చూచానని ఎక్కడా అబద్ధం చెప్పలేదు. 'ఈ జీవితం ఏమిటి?' అనే సత్యాన్వేషణ చేయవలసిందే మనిషి, కానీ కడపటికి ఒక ఆవలి ఒడ్డో, ఒక సత్యమో, ఒక వెలుగో మనిషిని తన ఒడిలోకి ప్రేమగా తీసుకుంటుంది అని రూఢీగా చెప్పలేరెవరూ, ఇంతవరకూ చెప్పలేదు ఎవరూ, నాకూ తెలియలేదు చివరివరకూ అని ఒప్పుకున్న నిజాయితీ ఉన్న తాత్త్వికుడు కాఫ్కా. "అవతలకు మార్గం ఉంది, కానీ అక్కడ గమ్యం లేదు" కాఫ్కా వాక్యం.

# చంద్రబాబు, పవన్ కళ్యాణ్ జత రాష్ట్రానికి అరిష్టం

### - వాసుపల్లి ఆధ్వర్యంలో అల్లిపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ పాపాన జత కట్టారో అప్పటి నుండి రాష్ట్రానికి అరిష్టం పట్టుకుందని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. కూటమి నేతలకు మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ 33వ వార్డ్ అల్లిపురం వెంకటేశ్వర మెట్ట, వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వాసుపల్లి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, గుడి బయట కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం ప్రతి ఇంటికి కొబ్బరికాయ పూజ సామాగ్రిని ప్రజలకు అందజేసి రాష్ట్రానికి పట్టిన అరిష్టం పోవాలని శ్రీ వెంకటేశ్వర స్వామికి శాంతి పూజలు చేయాలని కోరారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన తప్పులు, పాపాలకు రాష్ట్రంలో ఎటువంటి నష్టం జరగకుండా వెంకటేశ్వర స్వామికి పూజలు చేయమని, ఇంటింటికి వెళ్లి కొబ్బరికాయలు అందజేశామన్నారు. కూటమి నేతలు తిరుపతి శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని చేసిన ప్రచారం పూర్తిగా అసత్యమని కోర్టుకు సమర్పించిన సిబిఐ చార్జ్‌షీట్లో స్పష్టం చేయడం జరిగిన ఇంకా అసత్య ప్రచారాలతో భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భయం, భక్తి లేకుండా దేవున్ని రాజకీయంగా వాడుకుంటున్నారని విమర్శించారు.

తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు అంటే కోట్లాదిమంది భక్తులు పవిత్రంగా భావిస్తారని అయోధ్య రామాలయానికి 20 కోట్ల లడ్డూలు పంపితే, నకిలీ లడ్డులు పంపించారని పవన్ కళ్యాణ్ దైవత్వంపై మచ్చ వేశారని దుయ్యబట్టారు. దేవదేవునిపై లేనిపోని మచ్చ వేయడం 100 సంవత్సరాల దేశ చరిత్రలో ఇదే ప్రథమం అని తెలిపారు. చేసిన తప్పుకు పశ్చాత్తాప పడుతూ ఒప్పుకోకుండా పవన్ కళ్యాణ్ ఇంకా రంకెలు వేస్తున్నారన్నారు. వీరి అరిష్టము వలన అలిపిరి, సింహాచలం, కాశీబుగ్గ దేవాలయాల్లో ప్రమాదాలు జరిగి భక్తులు మరణిస్తున్న ఘటనలు చూస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత, అన్యాయం జరిగితే ప్రశ్నించే బాధ్యత మాపై ఉందని స్పష్టం చేశారు. గీతం యూనివర్సిటీ 54 ఎకరాల భూమి దౌర్జన్యం చేసి అక్రమంగా కబ్జా చేయగా, రెగ్యులైజేషన్ చేయడం చట్ట విరుద్ధమన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సెంటు భూమి చొప్పున ఇస్తామని ఇప్పటికే ప్రకటించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిది కొండ రాజీవ్ గాంధీ, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, కార్పొరేటర్లు బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్నా జానకిరామ్, దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటిలో రారాజు ఎన్టీఆర్ భరోసా పథకం : విశాఖ టీడీపీ అధ్యక్షుడు పట్టాభిరాం

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలోకెల్లా వృద్ధుల జీవితాల్లో ఆనందం నింపుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకం రారాజు వంటిదని విశాఖ పట్నం జిల్లా టీడీపీ అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరాం పేర్కొన్నారు. శనివారం నగరంలోని జీవీఎంసీ 45వ వార్డు చిట్టిబాబు కాలనీలో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని వృద్ధులకు, వికలాంగులకు సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు వెచ్చించి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల న్నింటిలోకి జీవిత చరమాం కంలో ఉన్న వృద్ధుల జీవితాల్లో ఆనందం నింపుతున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకం రారాజు వంటిదన్నారు. పెన్షన్లు తీసుకునేటప్పుడు వృద్ధుల మోములో కనిపిస్తున్న ఆనందం , సంతృప్తి వెలకట్టలేని వన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత సమర్ధవంతంగా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వృద్ధులంతా నిండు మనసుతో దీవిస్తున్నారన్నారు.



వారి దీవెనలతో రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనోక్, టీడీపీ మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ పైలా ముత్యాల నాయుడు, 45వ వార్డు టీడీపి అధ్యక్షుడు భరణికాన రాజు, రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజమండ్రి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# భవనాల క్రమబద్ధీకరణ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### - జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఎ. ప్రభాకర్ రావు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలో అనధికారికంగా, అనుమతి లేకుండా నిర్మించిన భవనాలకు, అనుమతి పొందిన విరుద్ధంగా నిర్మించిన భవనాలకు రాష్ట్ర ప్రభుత్వం భవనాల క్రమబద్ధీకరణ పథకం-2025ను G.O.Ms.No. 225, MA&UD, తేదీ 12-11-2025 ద్వారా అమలులోకి తీసుకువచ్చిందని, ఈ అవకాశాన్ని భవన యజమానుదారులు వారి భవనాల క్రమబద్ధీకరణకు లైసెన్సుడ్ టెక్నికల్ పర్సన్స్ ద్వారా లేదా ఇప్పుడు ప్రత్యేకించి భవన యజమానుదారులు నేరుగా దీూా పోర్టల్ (bps.ap.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకునే సదవకాశాన్ని ఆఖరు తేదీ అయిన మార్చి 11 లోగా దరఖాస్తు చేసుకొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ఏ ప్రభాకర్‌రావు పత్రిక ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. ఈ పథకం 01-01-1985 తర్వాత మరియు 31-08-2025కు ముందు నిర్మించబడిన భవనాలకు వర్తిస్తుందని, ఇది అన్ని మునిసిపల్ కార్పొరేషన్లు, మునిసిపాలిటీలు, నగర్ పంచాయతీలు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని గ్రామ పంచాయతీలు (APCRDA రాజధాని ప్రాంతం మినహా) మరియు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (IALA) పరిధిలో అమలులో ఉంటుందన్నారు. అలాగే నగర ప్రజలు లైసెన్స్ పొందిన టెక్నికల్ పర్సన్ (LTP) ద్వారా లేదా నేరుగా BPS పోర్టల్ (bps.ap.gov.in) ద్వారా దరఖాస్తు చేసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. పెనాల్టీ రుసుము వివరాల కొరకు ఆన్లైన్ పోర్టల్‌లోని Charges Calculator ద్వారా గాని లేదా మీ సచివాలయ వార్డ్ ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రటరీ (WPRS)ను సంప్రదించాలని ఆయన తెలిపారు. మీ యొక్క దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా కనీస రుసుము రూ.10,000/- చెల్లించి సమర్పించాలని, దరఖాస్తు సమర్పించు



సమయంలో భవన ప్లాను వివరాలు అందుబాటులో లేనిచో తరువాత జతపరిచే వెసులుబాటు ఉందన్నారు. BPS-2025 లో దరఖాస్తు సమర్పించడానికి ఆఖరి తేదీ:11-03-2026. అర్హులైన భవన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని చీఫ్ సిటీ ప్లానర్ నగర ప్రజలకు తెలియజేశారు.

# జిందాల్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజా అవగాహన

### - అధికారుల సమక్షంలో ప్రజలకు అవగాహన




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం అనూరు గ్రామంలో "జిందాల్ అర్బన్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్" ఏర్పాటు పై ప్రజా అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పెద్దాపురం ఆర్డీవో కే శ్రీ రమణీ, పెద్దాపురం డిఎస్పి డి శ్రీహరిరాజు, తహసిల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో కేవీ సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, సిఐ విజయ ప్రకాష్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే ఆనూరు గ్రామ పరిసర ప్రాంతాల్లోని ఐదు గ్రామాలకు చెందిన యువత, విద్యావంతులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన నాయకులు మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ వలన కలిగే అనర్థాలపై ప్రజలకు ఉన్న అనుమానాలను అధికారులు యాజమాన్యం ఎదుట ఉంచారు. ప్లాంట్ నిర్వహణ వలన ప్రజలకు గాని పర్యావరణానికి గాని ఎలాంటి హాని ఉండదని సాంకేతిక పరమైన వివరణ కావాలన్నారు. అలాగే తొలుత పరిసర గ్రామాల్లో ఉన్న టెక్నికల్‌గా విద్యావంతులైన యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన తరువాతే అవసరమైన ఉద్యోగులను బయట రాష్ట్రాల నుంచి రప్పించాలని షరతులు విధించారు. అలాగే పరిశ్రమ నుంచి ఖర్చు చేసే సిఆర్‌ఎస్ నిధులు వినియోగంపై ఎప్పటికప్పుడు గ్రామ నాయకులకు సమాచారం అందించాలన్నారు. ప్రజలకు గ్రామానికి నష్టం వాటిల్లెలా పరిశ్రమ కార్యకలాపాలు ఉంటే వెంటనే అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఇంకా పలు నిబంధనలను గ్రామ ప్రజల పక్షంగా ఆర్డీవో శ్రీరమణి, రెవిన్యూ అధికారులు యాజమాన్యానికి పలు సూచనలు అందించారు. కాగా పరిశ్రమ ఏర్పాటు చెత్త నుండి విద్యుత్ తయారు చేసే విధానాలను, భూగర్భ జలాలు దెబ్బతినకుండా చేపట్టే ట్రీట్మెంట్ ప్లాంట్లు, గ్రామాలకు ఉపయోగపడే ఇతర వివరాలను జిందాల్ కంపెనీ ఏపీ ప్రాజెక్టు చైర్మన్ ఎం వి చారీ అధికారులకు, ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఆనూరు పరిసర గ్రామాలకు చెందిన నాయకులు, విద్యావంతులు, యువత పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపునకు శాస్త్ర ప్రదర్శనలు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్, సామర్లకోటలోని విద్యార్థులకు శాస్త్ర ప్రదర్శన చేపడుతున్నట్టు వివేకానంద పాఠశాల డీన్ వికాశ అన్నారు. పాఠశాల విద్యార్థులకు రెండు రోజులు శాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్)ను ఘనంగా నిర్వహించారు. ఈ శాస్త్ర ప్రదర్శనలో ఎల్కేజీ నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొత్తం 150కి పైగా శాస్త్ర ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారు. పాఠ్యపుస్తకాలలోని భావనలను ఎంపిక చేసుకుని, వాటి సిద్ధాంతాత్మక (థియరీ) అంశాలకు అనువర్తనాన్ని చూపించే మోడళ్లను రూపొందించిన నమూనాలు, ప్రయోగాల ద్వారా వివిధ శాస్త్రీయ సూత్రాలను సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. ముఖ్యంగా స్మార్ట్ డస్ట్బిన్, హైడ్రాలిక్ ప్రెస్, హైడ్రాలిక్ లిఫ్ట్, త్రికోణమితి (ట్రిగోనోమెటరీ) గణిత వర్కింగ్ మోడల్, పారదర్శక, అర్ధపారదర్శక, అపారదర్శక పదార్థాలు (ట్రాన్స్‌పేరెంట్, ట్రాన్సలుసెంట్, ఓపెక్యూ మెటీరియల్స్), (నేచరల్ ఫైబ్రస్ మరియు సింతటిక్ ఫైబ్రస్), ఎలక్ట్రికల్ జనరేటర్, జీర్ణవ్యవస్థ వర్కింగ్ మోడల్, ఆరోగ్యకరమైన ఆహారం మరియు జంక్ ఫుడ్ వంటి ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పర్యావరణ పరిరక్షణ, పునర్వినియోగ శక్తి వనరులు, ఆరోగ్యం, నీటి సంరక్షణ, ఆధునిక సాంకేతిక విజ్ఞానం వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులైన ఎల్ కేజీ, యూకేజీ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమం ద్వారా సృజనా త్మకత, ఆలోచనా శక్తి, పరిశీలనా దృష్టి, శాస్త్రీయ ఆసక్తి మరింత పెంపొందించిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ శాస్త్ర ప్రదర్శనను పాఠశాల అకాడ మిక్ డీన్ సిహెచ్ వికాషా, హైస్కూల్ ఇంచార్జ్ సిహెచ్ శ్రీనివాసరావు, ప్రైమరీ ఇంఛార్జి యువి రత్నం, ఉపాధ్యాయులు సమన్వయంతో నిర్వహించారు. ఈ ప్రదర్శనలు సందర్శించిన తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

# ముసి ముసి నవ్వులతో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన ఫరియా అబ్దుల్లా!



ఏ హీరోయిన్ అయినా సరే ఒక మంచి పాత్ర దొరికితే ఆ పాత్రకు తగ్గ కంటెంట్ పడింది అంటే.. ఇక తమ టాలెంట్‌తో రెచ్చిపోతారు అనడంలో సందేహం లేదు. ఇప్పటికే ఎంతోమంది అలా మంచి మంచి పాత్రలతో ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకొని ఇప్పుడు స్టార్ స్టేటస్ ను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఒకప్పుడు తన గ్లామర్‌తో అందాలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించిన చిట్టి అలియాస్ ఫరియా అబ్దుల్లాకు ఇప్పుడు సరైన క్యారెక్టర్ లభించింది అనే వార్తలు వినిపిస్తున్నాయి. జాతి రత్నాలు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈమె తన నటన కంటే కూడా తన హైట్‌తోనే అందరి దృష్టిలో పడింది. ముఖ్యంగా ప్రభాస్, మహేష్ బాబులాంటి హీరోలు అయితేనే ఈమెకు సెట్ అవుతారనే కామెంట్లు కూడా వ్యక్తమయ్యాయి. దీనికి తోడు ఇటీవల విశ్వక్ సేన్ కూడా సిజి ఇంకా డెవలప్ అయితే ఆమెతో సినిమా చేస్తానని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచారు. అలాంటి ఫరియా అబ్దుల్లా తనకంటూ ఒక ఇమేజ్ దక్కించుకోవడానికి ఎంతో ప్రయత్నం చేసింది. అయితే అందుకు తగ్గట్టుగా అవకాశాలైతే రాలేదు. ముఖ్యంగా కొన్ని సినిమాలలో స్పెషల్ సాంగ్స్ కూడా చేసి ఆకట్టుకుంది ఫరియా అబ్దుల్లా. కానీ ఎట్టకేలకు ఆమె కష్టాన్ని దర్శక నిర్మాతలు గమనించినట్టు ఉన్నారు. అందుకే ఆమెకు తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు సినిమాలో స్పెషల్ రోల్ ఇచ్చి ఆమె నటనను బయటకు తీసే ప్రయత్నం చేస్తున్నారని చెప్పాలి. ఇందులో తొలిసారి పల్లెటూరి అమ్మాయి పాత్రలో నటించడమే కాకుండా తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను మెప్పించబోతోంది అంటూ మేకర్స్ స్పష్టం చేశారు. ఎప్పుడు చిట్టిపొట్టి బట్టలతో గ్లామర్ టచ్ ఇస్తూ యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న చిట్టి.. ఈ సినిమాలో లంగా ఓణీతోనే కాదు తన నటనతో కూడా మెప్పిస్తానని చెబుతోంది మరి భగవంతుడు సినిమా చిట్టికి ఎలాంటి సక్సెస్ అందిస్తుందో చూడాలి. ఇందులో ఉండగా మరొకవైపు ఇన్స్టాగ్రామ్ వేదికగా ఫుల్ బిజీ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ. అందులో భాగంగానే తాజాగా చీర కట్టుకొని చేతిలో గులాబీ పట్టుకొని ముసి ముసి నవ్వులతో ఫాలోవర్స్ హృదయాలను దోచుకుంటుంది. బ్లూ అండ్ ఆరెంజ్ కాంబినేషన్లో ఉన్న ప్లెయిన్ శారీ కట్టుకున్న ఫరియా అబ్దుల్లా కాటుక కళ్ళతో అభిమానులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఫరియా అబ్దుల్లా షేర్ చేసిన ఈ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి భగవంతుడు సినిమాతో ప్రేక్షకులను తన వినూత్నమైన నటనతో అలరించడానికి సిద్ధమవుతున్న ఈమె ఈ సినిమాతో సక్సెస్ అందుకొని మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# మెగాస్టార్ మూవీలో సూపర్ స్టార్.. ఏంటీ మ్యాటర్!



మెగాస్టార్ చిరంజీవి సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రియులు ఎప్పుడూ వెయిట్ చేస్తూనే ఉంటారు. ఇప్పుడు మాస్ డైరెక్టర్ బాబీ కొల్లితో ఆయన మళ్లీ చేతులు కలపడంతో చిరు కొత్త ప్రాజెక్ట్‌పై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వీరిద్దరి కాంబినేషన్ లో వచ్చిన వాల్తేరు వీరయ్య బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుని.. మెగాస్టార్ కెరీర్‌లో మరో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు అదే సక్సెస్ కాంబో రిపీట్ అవుతుండటంతో మెగా 158 ప్రాజెక్టు కోసం అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బంగాల్ బ్యాక్ డ్రాప్ లో సాగే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామాగా సినిమా తెరకెక్కుతోందని సమాచారం. మాస్, ఎమోషన్, యాక్షన్ అంశాలతో కథను బాబీ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఫ్యాన్స్ కోరుకునే మాస్ అవతార్‌లో చిరును చూపించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట.అయితే ఆ సినిమాలో మాలీవుడ్ సూపర్ స్టార్ మోహన్ లాల్ యాక్ట్ చేస్తున్నారని కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఆ మధ్య.. ఆయనను మేకర్స్ సంప్రదించారని, కానీ రెమ్యూనరేషన్ విషయంలో డీల్ కుదరలేదని టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు మోహన్ లాల్.. బాబీ– చిరు మూవీలోకి తీసుకున్నారని తెలుస్తోంది. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఆయన కనిపించనున్నట్లు సమచారం. సినిమాలో మోహన్ లాల్‌ది కేవలం గెస్ట్ రోల్ కాకుండా.. కథను కీలక మలుపు తిప్పే పాత్రగా ఉండబోతుందని వినికిడి. అయితే చిరంజీవి, మోహన్ లాల్ వంటి ఇద్దరు దిగ్గజ నటులు ఒకే ఫ్రేమ్‌లో స్క్రీన్‌పై కనిపిస్తే ప్రేక్షకులకు అది నిజంగా ఫుల్ మీల్స్ లాంటి అనుభూతినే ఇస్తుంది. వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు హై– వోల్టేజ్ యాక్షన్‌తో పాటు భావోద్వేగాలతో ఉంటాయని సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో హీరోయిన్‌గా సీనియర్ బ్యూటీ ప్రియమణిని ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో చిరంజీవి సరసన ఆమె నటించకపోవడంతో ఆ కాంబినేషన్ కొత్తగా అనిపించనుంది. కథలో ఆమె పాత్రకు కూడా మంచి ప్రాధాన్యత ఉండబోతుందని, కీలక మలుపులకు కారణమయ్యేలా రోల్‌ను డిజైన్ చేశారని సమాచారం. మూవీకి కాకా అనే మాస్ టైటిల్‌ను పెట్టాలని చూస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే బాబీ సినిమాలకు క్యాచీ టైటిల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటాయన్న విషయం తెలిసిందే. భారీ బడ్జెట్ తో కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్ నిర్మిస్తున్న ఆ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. 2027 సంక్రాంతి కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారట. తండ్రీకూతుళ్ల సెంటిమెంట్‌తో పాటు మాస్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందని అంచనా. మరి మెగాస్టార్, మోహన్ లాల్ కాంబినేషన్.. ఏ రేంజ్‌లో సందడి చేయనుందో వేచి చూడాలి.

# వెరైటీ డ్రెస్‌లో ఆకట్టుకుంటున్న మృణాల్!





సినీ సెలబ్రిటీలు నిత్యం అందంతో, గ్లామర్‌తో ఆకట్టుకోవడమే కాకుండా ట్రెండీ అవుట్ ఫిట్‌తో కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా వెరైటీ డ్రెస్సులతో ఫ్యాషన్ ప్రియులను అలరిస్తున్నారు. భిన్న విభిన్నమైన వస్త్రధారణలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ అటు ఫాలోవర్స్‌గా మార్చుకుంటున్నారు. అలాంటి వారిలో ప్రముఖ బ్యూటీ మృణాల్ ఠాకూర్ కూడా ఒకరు. తాజాగా ఆరెంజ్ కలర్ అవుట్ ఫిట్ ధరించిన ఈమె ఇది కాస్త వెరైటీగా ఉండడంతో దీనికి ఆమె క్యాప్షన్ కూడా జోడించింది. ఇది వెరైటీ డ్రెస్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. మొత్తానికి అయితే తన వెరైటీ డ్రెస్‌తో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఇకపోతే ఫ్యాషన్ ప్రియులను ఈ డ్రెస్ బాగా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. వెరైటీ ఇండియా డిజైన్ చేసిన ఈ అవుట్ ఫిట్ మృణాల్ అందాన్ని రెట్టింపు చేసింది అనడంలో సందేహం లేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ధరించిన ఈ ఔట్ఫిట్ అందరిని ఆకట్టుకుంటుంది.

ఇది చూసిన అభిమానులు ఫ్యాషన్ సెన్స్‌కి కేరాఫ్ అడ్రస్ అంటూ కామెంట్లు చేస్తుంటే.. మరి కొంతమంది మృణాల్ ఎప్పటికప్పుడు తన అందంతో అలరి స్తోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.. హిందీ సీరియల్ ద్వారా 2012లోనే నటన రంగ ప్రవేశం చేసిన మృణాల్ ఠాగూర్ 2014లో మరాఠీ సినిమా ద్వారా నటిగా సినీ రంగంలోకి ప్రవేశించింది. ఈ సినిమా తర్వాత మరాఠీతో పాటు హిందీలో సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరించిన ఈమె తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో సీతారామం సినిమా చేసి మొదటి సినిమాతోనే తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇందులో సీత క్యారెక్టర్‌లో కట్టు బొట్టుతో ప్రేక్షకులను అలరిం చింది ఈ ముద్దుగుమ్మ. ఒక్క సినిమాతో తెలుగు ప్రేక్షకులు ఈమెను సొంతింటి ఆడపడుచులా ఓన్ చేసుకున్నారు అన డంలో సందేహం లేదు. లవ్ సోనియా, బట్ల హౌస్, ఘోస్ట్ స్టోరీస్, తుఫాన్, ధమాకా, జెర్సీ వంటి హిందీ చిత్రాలలో నటించిన ఈమె.. తెలుగులో సీతారామం సినిమా తర్వాత హాయ్ నాన్న, ది ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలలో నటించింది. ప్రస్తుతం అడవి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాలో హీరోయిన్గా అవకాశం అందుకుంది. వాస్తవానికి ఇందులో మొదటి శృతిహాసన్ హీరోయిన్గా ఛాన్స్ కొట్టేసింది. కానీ కొంత షూటింగ్ పూర్తి అయ్యాక చిత్ర బృందంతో విభేదాలు ఏర్పడడం వల్లే ఆమె సినిమా నుంచి తప్పుకుంది.

ఆ తర్వాత మృణాల్ ఠాగూర్‌ను పరిచయం చేస్తూ ఒక వీడియోని కూడా రిలీజ్ చేశారు మేకర్స్. ఇక ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపు కుంటున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలా ఒకవైపు తెలుగు చిత్రాలలో అవకాశం అందుకుంటున్న ఈమె మరొకవైపు హిందీలో కూడా బిజీగా మారినట్లు సమాచారం. ఇంకొకవైపు ఇలా సోషల్ మీడియా వేదికగా ట్రెండీ ఔట్ ఫిట్‌తో ఫ్యాషన్ ప్రియులను ఆకట్టుకుంటూ దూసుకుపోతోంది.

# పుకార్లకు చెక్.. పెళ్లి లేదు కానీ





రష్మిక మందన్న – విజయ్ దేవరకొండ.. సినీ సెలబ్రిటీలుగా భారీ పాపులారిటీ సొంతం చేసుకున్న వీరు.. తమ సినిమాలతో ఎలా అయితే పాపులారిటీ సంపాదించుకుంటున్నారో.. అంతకుమించి వ్యక్తిగత కారణాల వల్ల క్రేజ్ సొంతం చేసుకున్నారు. గీతాగోవిందం అనే సినిమాతో తొలిసారి ఈ జంట కాంబినేషన్ గా వెండితెరకు పరిచయమైంది. 2018లో వచ్చిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడమే కాకుండా ఈ జంట ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీకి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా ఏర్పడింది..ఇక అప్పటినుంచి వీరిద్దరూ ప్రేమలో పడ్డారు అనే వార్తలు వినిపించాయి..దీనికి తోడు మళ్ళీ వీరిద్దరి కాంబినేషన్లో వచ్చిన చిత్రం డియర్ కామ్రేడ్. 2019లో వచ్చిన ఈ సినిమా కూడా పరవాలేదు అనిపించుకుంది. ఈ సినిమా సమయంలో వీరి మధ్య ప్రేమ మరింత బలపడిందని.. ఇద్దరూ డేటింగ్ చేసుకుంటున్నారని వార్తలు వినిపించాయి. దీనికి తోడు ఇద్దరు కలిసి వెకేషన్‌లకి వెళ్లడం.. ఒకరి కుటుంబ సభ్యులతో మరొకరు కనిపించడం ఇలా ఎన్నో జరిగిపోయాయి. పైగా వీరిద్దరూ రహస్యంగా తమ ప్రేమ బంధాన్ని కొనసాగించారు కానీ అభిమానులు మాత్రం ఊరుకుంటారా.. వీరి రహస్య ప్రయాణాలను బయటపెడుతూ ఎప్పటికప్పుడు వీరిద్దరి మధ్య ఉన్న బంధం గురించి పుకార్లు సృష్టిస్తూనే ఉన్నారు. దీనికి తోడు గత ఏడాది వీళ్ళిద్దరూ రహస్యంగా ఎంగేజ్మెంట్ చేసుకున్నారు. ఈ విషయంపై అధికారికంగా ప్రకటించకపోయిన వీరి చేతి వేళ్ళకున్న డైమండ్ ఉంగరాలు వీరికి నిశ్చితార్థం జరిగిందనే విషయాన్ని స్పష్టం చేశాయి.. ఇక త్వరలోనే పెళ్లి అంటూ గతంలో వార్తలు వినిపించాయి. అయితే దీనిపై స్పందించిన రష్మిక గత నాలుగేళ్లుగా ఇలాంటి పుకార్లు ఎదుర్కొంటున్నాను. తప్పకుండా సమయం వచ్చినప్పుడు అన్ని తెలియజేస్తాను అంటూ తెలిపింది. దీంతో రష్మిక తన పెళ్లి గురించి చెబుతుందా లేక మరేదైనా చెబుతుందా అని అయోమయంలో పడ్డారు అభిమానులు. అయితే కొన్ని రోజుల క్రితం సడన్‌గా ఫ్లవర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడైన శ్రీకాంత్ చేసిన వ్యాఖ్యలు కూడా సోషల్ మీడియాలో సంచలనం సృష్టించాయి. విజయ్ రష్మిక జంటకు శుభాకాంక్షలు చెబుతూ వారి పెళ్లికి తమ తరపున అత్యంత నాణ్యమైన డచ్ గులాబీలు పంపిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాదు ఈ ఫ్లవర్స్ వారి వేడుకను మరింత అందంగా మారుస్తాయని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పడంతో ఇక నిజంగానే వీరి పెళ్లి ఫిక్స్ అయ్యింది అంటూ అభిమానులు ఒక నిర్ధారణకు వచ్చేసారు. దీనికి తోడు ఫిబ్రవరి 2వ తేదీన ఉదయపూర్‌లో వీరి వివాహం జరగబోతోంది. అందుకు సంబంధించి, వివాహ వేడుక సిద్ధమవుతోంది అంటూ ఒక వీడియో కూడా సోషల్ మీడియాలో సంచలనం సృష్టించింది. పైగా ఈరోజు ఫిబ్రవరి 2.. ఇక ఇటీవల వచ్చిన వీడియోని బట్టి చూస్తే ఈ రోజు వివాహం జరగనట్టు తెలుస్తోంది. దీనిపై రష్మిక కూడా స్పందించింది. ఒకరకంగా చెప్పాలి అంటే ఫిబ్రవరి 2న వివాహం అంటూ వచ్చిన పుకార్లకు రష్మిక చెక్ పెట్టింది. మరోవైపు గత రెండు నెలలుగా ఫిబ్రవరి 26న వీరి వివాహం జరగబోతోంది అంటూ వార్తలు వినిపిస్తున్నాయి.. మొత్తానికైతే ఫిబ్రవరి 2న వివాహం అంటూ వచ్చిన వార్తలలో నిజం లేదు కానీ ఒకవేళ ఫిబ్రవరి 26న వీరి వివాహం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.. మరి దీనిపై ఈ జంట స్వయంగా ప్రకటిస్తారా లేక 26న వివాహం చేసుకోబోతున్నారా అన్న విషయం తెలియాలి అంటే ఈ రెండింటిలో ఏదో ఒకటి జరిగే వరకు ఎదురు చూడక తప్పదు.

# విభేదాలు వీడి ఐకమత్యంగా ఉండండి

**- టిడిపి విధానాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వాళ్ళని ఆదరించండి - గత ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల పేదలకు ఇంటి పట్టాలు మంజూరులో జాప్యం - ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి - కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాకే ముదివర్తిపాలెం కాజ్ వే మరియు నెల్లూరు మైపాడు రోడ్ల నిర్మాణాలలో పురోగతి - ఇందుకూరుపేట టిడిపి కార్యాలయం టీడీపి ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**ఇందుకూరు పేట, (రాజధాని వార్తలు):** ప్రతిపక్షాలకు అవకాశం ఇవ్వ కుండా పార్టీలో అందరూ ఐక్యంగా ఉండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఎన్నికలకు ముందు చేసిన సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలు ను కోరారు ఇందుకూరుపేట మండలం టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావే శానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. మండలంలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు మరియు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి పలువురు నాయకులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిస్పందిస్తూ టిడిపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ జెండా జెండా మోసిన కార్యకర్తల సేవలకు సముచిత గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ విధానాలు మరియు చంద్రబాబు నాయుడు అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై కొత్తగా పార్టీలోకి చేరిన వారిని పాత నాయకులు ఆదరించాలని కోరారు. కొత్త పాత నాయకుల మధ్య సమన్వయం అవసరమని ఆమె నాయకులకు సూచించారు. ఏవైనా చిన్నపాటి మనస్పర్ధలు ఉంటే కూర్చుని పరిష్కరించుకోవాలని నాయకుల మధ్య విభేదాలు అభివృద్ధికి ఆటంకాలు అవుతాయని ఆమె పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు ఆలోచన నిర్ణయాలు అస్తవ్యస్త విధానాల కారణంగా పేదలకు ఇంటి పట్టాల మంజూరులో జాప్యం జరుగుతుందన్నారు. గ్రామస్థాయి కమిటీ సమస్యలు నిర్వహించి స్థానిక సమస్యలు గుర్తించి మండల స్థాయి నాయకులకు తెలపాలని అక్కడ పరిష్కారం కార్యపక్షంలో తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మండల స్థాయిలో నాయకుల మధ్య ఉన్న సయోధ్య గ్రామస్థాయిలో ఎందుకు లేదని అపోహలు వేడి అందరూ ఐకమత్యంగా ఉండాలని నాయకులకు అనే హితోపదేశం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార విషయంలో నాయకులకు అధికారులు సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముదువర్తి పాలెం కాజ్ వే, నెల్లూరు మైపాడు రోడ్ల నిర్మాణంలో సాధించిన పురోగతిని ఆమె సమావేశంలో ప్రస్తావించారు. పెన్నా నది పొర్లు కట్టల నిర్మాణాలకు త్వరలోనే పరిష్కారం దొరుకుతుందని ఆ దిశగా తాను చేస్తున్న కృషిని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివరించారు. ఇందుకూరుపేట మండలంలోని ప్రతి గ్రామంలో 10 నుంచి 20 లక్షల విలువ చేసే కొద్ది పనులు చేశామని దశల వారీగా రోడ్లు, డ్రైన్లు నిర్మించి గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, ఇందుకూరుపేట కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ అమరేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు పి ఎల్ రావు, కోడూరు కమలాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కూకటి వెంకటేశ్వర్లు, మండల బీసీ సెల్ అధ్యక్షులు మారుబోయిన జనార్దన్ గౌడ్, తెలుగు యువత అధ్యక్షులు చంద్ర రెడ్డి తెలుగుదేశం పార్టీ యూనిట్, క్లస్టర్, మరియు బూత్ కమిటీకన్వీనర్లుఉన్నారు

# వార్షిక పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2026 ను అట్టహాసంగా ప్రారంభించిన జిల్లా యస్.పి. అజిత వేజెండ్ల









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వార్షిక పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్-2026ను పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు, శాంతికి చిహ్నంగా, శుభసూచికంగా పావురాలను గాల్లోకి వదిలి, త్రివర్ణ పతాకానికి ప్రతీకగా బెలూన్‌లను ఆకాశంలోకి వదిలి, అనంతరం స్పోర్ట్స్ టార్చ్‌ను వెలిగించి మూడు రోజుల పాటు జరిగే స్పోర్ట్స్ మీట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. క్రీడల్లో పాల్గొనే 5 సబ్ డివిజన్లు, ఏఆర్, హోం గార్డ్స్ మరియు జిల్లా పోలీస్ కార్యాలయంకు చెందిన అధికారులు, సిబ్బందిచే జిల్లా యస్.పి. గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడల్లో న్యాయమైన పోటీ, క్రీడా స్ఫూర్తి, శాసనం పాటించాలనే అంశాలపై ప్రతిజ్ఞ నిర్వహించారు. పోలీస్ ఉద్యోగానికి ఫిట్‌నెస్, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ప్రాణం లాంటివి; క్రీడలే వాటికి పునాది. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించేందుకు, మానసిక ఉల్లాసం, ఆరోగ్యం, సంతోషం, ఉత్సాహం పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయి. గెలుపోటములు ముఖ్యం కాదని, క్రీడా స్ఫూర్తితో ఆడడమే ముఖ్యమని స్పష్టం చేశారు. జయాపజయాలు అనేవి అనుకూల–ప్రతికూల పరిస్థితులతో ముడిపడి ఉంటాయని, కానీ చివరి వరకు పోరాడే క్రీడా స్ఫూర్తి మనలో ఉండాలి. క్రీడలు ఒక ఆటవిడుపుగా, ఆనందంగా ఉండాలని, సోదరభావంతో, ఆరోగ్యవంతమైన పోటీతత్వంతో, సహృద్భావ వాతావరణంలో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనాలని పిలుపు. పోలీస్ స్పోర్ట్స్ & గేమ్స్ మీట్–2026 ను ఈ రోజు ఘనంగా ప్రారంభించడం, అందరూ ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఇదే క్రీడా స్ఫూర్తితో అందరూ రెట్టింపు ఉత్సాహంతో పోటీల్లో పాల్గొని, అత్యుత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో 100 మీటర్లు, 200 మీటర్లు, 400 మీటర్లు, 800 మీటర్లు, 4×100 మీటర్ల రిలే, ఫుట్‌బాల్, బాస్కెట్‌బాల్, వాలీబాల్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్, ట్రిపుల్ జంప్, కబడ్డీ, బ్యాడ్మింటన్, టెన్నిస్, టెన్నికాయిట్, క్యారమ్స్, క్రికెట్, టగ్ ఆఫ్ వార్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి. తో పాటు అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సౌజన్య నెల్లూరు టౌన్ ఏఎస్పీ దీక్ష, జిల్లాలోని అందరు డి.యస్.పి., సి.ఐ.లు, యస్.ఐ.లు, ఆర్ఐలు, DPO, HG అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు విపిఆర్ విద్య పాఠశాల

**- వైభవంగా పాఠశాల 10వ వార్షికోత్సవం - విపిఆర్ ఆర్ విద్య అంటే మాకు ఎంతో ప్రాణం - ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించి మంచి పేరు తేవాలి - నైతిక విలువలతో జీవితాలను దిద్దుకోవాలి - చదువుతోపాటు ఇతర అంశాలపై కూడా పట్టు సాధించాలి - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ**







**కోవూరు, (రాజధాని వార్తలు):** క్రమశిక్షణకు మారుపేరుగా విపిఆర్ విద్య పాఠశాల నిలుస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, విపిఆర్ ఫౌండేషన్ అధినేత వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే, ఫౌండేషన్ ఛైర్పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కనుపర్తిపాడులోఉన్న విపిఆర్ విద్యా పాఠశాల పదవ వార్షికో త్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యా ర్థులకు విపిఆర్ దంపతులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విపిఆర్ విద్యా పాఠశాల పదవ వార్షికోత్సవంలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు.

ఇక్కడ ఉన్న విద్యార్థులు బాగా చదువు కొని జీవితంలో ఉన్నత స్థాయిలో రాణించాలని చెప్పారు. చదవ డంతోపాటు లోకజ్ఞానం అలవర్చుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ వంటి ఉన్నత స్థాయిలో ప్రతి ఒక్కరిని చూడాలని ఆయన ఆకాంక్షించారు. ఇక్కడికి వస్తే ఒక రకమైన పాజిటివ్ వైబ్రేషన్స్ ఉంటాయని ఆయన చెప్పారు. విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ విపిఆర్ విద్య అంటే తమకు ఎంతో ప్రాణమని, దేవాలయంతో సమానం అన్నారు. ఇక్కడ చదివిన ఎంతోమంది మంచి స్థానాల్లో ఉండడం తమకు గర్వకారణం అన్నారు. ఇక్కడ చదివే పిల్లలు క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలని చెప్పారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రిషి వ్యాలీ స్కూల్లో చదివి గొప్ప స్థాయిలో ఉన్నారని, ఇక్కడున్న పిల్లలు కూడా క్రమశిక్షణ అల వర్చుకొని మంచి స్థాయికి రావాలన్నారు. పిల్లలు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల ఎదగాలని నైతిక విలువలతో కూడిన జీవితాన్ని అందుకోవాలని అన్నారు.

పిల్లల చదువులపై తల్లిదం డ్రులు ప్రత్యేక దృష్టిసారి ఇస్తే మరింత మెరుగైన ఫలితాలు వస్తా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరి రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపిన వంశీ ధర్ రెడ్డి



**కోవూరు/ కొడవలూరు, (రాజధాని వార్తలు):** కొడవలూరు మండలం తెలుగు దేశం పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంకు విచ్చేసిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి యల్లాయపాలెం పి ఏసిఎస్ అధ్యక్షులు ఏకొల్లు వంశీదర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కొడవలూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్లు నాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా కోవూరు నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు పల్లంరెడ్డి సురేష్ రెడ్డి మరియు యల్లాయపాలెం పిఎసిఎస్ చైర్మన్ ఏకొల్లు వంశీధర్ రెడ్డి ప్రశాంతమ్మకి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందించారు.

# హెల్మెట్ తప్పనిసరి పై అవగాహనా ర్యాలీ

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని పెద్దాపురం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె ప్రసాద్, ఎస్సై వి మౌనికలు అన్నారు. పెద్దాపురం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నుండి పట్టణంలో హెల్మెట్ వినియోగం వలన ప్రయోజనాలపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి వాహనదారుడు కచ్చితంగా హెల్మెట్ ధరించడం వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవా లన్నారు. 37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవంలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టారు. ర్యాలీని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్స్, ఓనర్స్ పాల్గొన్నారు.



# చిరు వ్యాపారులకు విపిఆర్ దాతృత్వంలో తోపుడు బండ్లు పంపిణీ

## - 22 మంది చిరు వ్యాపారులకు విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు అందజేత - ఎంపీ వేమిరెడ్డి సహకారంతో పేదల బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తున్నాం : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి





**కోవూరు, (రాజధాని వార్తలు):** నిరుపేదల, జీవనోపాధి అభ్యున్నతి కోసం విపిఆర్ ఫౌండేషన్ పనిచేస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు అన్నారు. శుక్రవారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 22 మంది చిరు వ్యాపారులకు విపిఆర్ నివాసంలో తోపుడు బండ్లు అం దజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గంలో నిరుపేదలు, కాళ్లమీద వారు నిలబడాలన్న లక్ష్యంతో తోపుడు బండ్లు అందజేస్తున్నామన్నారు. ఇప్పటివరకు చిరు వ్యాపారులు అద్దెకు బండ్లు తీసుకునేవారని, ఇక నుంచి వారికి అద్దె బాధలు తగ్గుతాయన్నారు. నిరుపేదల స్వయం ఉపాధికి ఇవి ఉపయోగపడతాయని చెప్పారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే దివ్యాంగుల కోసం 1100 ట్రై సైకిళ్లు అందజేశామని, విపిఆర్ నేత్ర ద్వారా ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు 18 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి 10 వేల మందికి అద్దాలు అందించామన్నారు. త్వరలోనే కోవూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి విపిఆర్ నేత్ర సేవలు అందిస్తామన్నారు. జిల్లాలో 198 విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా విపిఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని వివరించారు. తోపుడు బండ్లను చిరు వ్యాపారులు జాగ్రత్తగా ఉపయో గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం స్థాయి టీడీపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనంపై జనార్ధనుడు - ఘనంగా గ్రామోత్సవం

## - అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు



**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి శేష వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. జనార్ధన స్వామి వార్షిక కళ్యాణ్ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు స్వామి అమ్మవార్లకు ఉదయం విశేషార్చనలు, నిత్యాపాసన, బలిహరణ, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు, అంగర రంగాచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు శాస్త్రోతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. రాత్రి స్వామి వారు శేష వాహనంపై డోలు సన్నాయి మేళతాళాలతో స్వామివారి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. జనార్ధన స్వామి మహిళా భక్త మండలి ఆధ్వర్యంలో స్వామివారి భక్తి గీతాలు ఆలపిస్తూ అలాగే భక్తి గీతాలు లైబద్ధంగా కోలాటాలు చేస్తూ గ్రామోత్సవం సాగింది. శేష వాహనంపై ఊరేగుతున్న జనార్ధన స్వామిని భక్తులు హారతులతో స్వాగతం పలికి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఈవో నరేంద్ర కుమార్ తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యోగులకు ఉద్యోగులకు ప్రకటించిన హామీలను వెంటనే నెరవేర్చాలి : ఎస్.టి.యు అధ్యక్షులు సలాది శ్రీనివాస్




**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్ల కొత్తపేట నియోజకవర్గం మండల కేంద్రమైన ఆలమూరులో ఎస్ టి యు అధ్యక్షులు సలాది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు అప్పటి ప్రతిపక్షం ఇచ్చిన హామీలను అమలు చేసి, వెంటనే పి.ఆర్.సి కమిటీని నియమించి, 30% ఐ.ఆర్. ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డి.ఏలను వెంటనే అమలు చేయాలని, సిపియస్ పెన్షన్ స్కీం పై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని కోరుతూ రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన పిలుపుమేరకు ఆలమూరు మండల శాఖ ఆధ్వర్యంలో, తహసిల్దార్ ఆఫీస్ వద్ద, మండల ప్రజా పరిషత్ వద్ద ధర్నా నిర్వహించి, ఈ సమస్యలను ప్రభుత్వానికి నివేదించవలసిందిగా తెలుపుతూ తాహసిల్దార్ వారికి, ఎంపీడీవో వారికి మెమోరాండం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి వాసా దుర్గాప్రసాద్, ఆర్థిక కార్యదర్శి యం. దాస్, అసోసియేట్ అధ్యక్షులు పట్టా శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు పి.శ్రావణి, మహిళా కార్యదర్శి టి.బాల ఉమామహేశ్వరి, జిల్లా మహిళా కార్యదర్శి కే సుజాత, జిల్లా కార్యదర్శి ఉడత వెంకటేశ్వరరావు, విద్యా భవన్ కన్వీనర్ కే ఎస్ ఎన్ మూర్తి, సీనియర్ నాయకులు కె.మల్లిక్, సింహాద్రి శ్రీనివాసరావు, ఇ.చంటిబాబు, బి.గంగరాజు, ఎం.వీర్రాజు, పి. ప్రకాష్, చింతాకుల శ్రీనివాస్, బి.తనూజ, పి సతీష్ కుమార్, మాదే రమణ ప్రసాద్, బి.విజయలక్ష్మి, పి.విజయలక్ష్మి కుమారి, సిహెచ్ నాగమల్లీశ్వరి, అడపా మాచ్రావ్, కొల్లూరు సూర్యనారాయణ, ఎన్.చంద్ర రావు, ఎం రాజగోపాల్, జె.ఏసు రాజు, జివిఎస్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశు సంవర్ధక శాఖ ప్రత్యేకాధికారి డా.రామ్ ప్రసాద్ తెలిపారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో శుక్రవారం దివిలి వెటర్నరీ డాక్టర్ మస్తాన్ బీ ఆధ్వర్యంలో ఎడిఎ పి.ఎన్.వి.ఎస్.రామస్వామి అధ్యక్షతన పశు ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకాధికారి డా.రామ్ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ జెడి డా. కృష్ణమూర్తి డిడీలు డా. కాంతారావు, డా. అంబేద్కర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం



చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 160 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డా. ప్రసాద్, డా. రాజేష్, డా. కాత్యాయని, పాడి రైతులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 78వ వర్ధంతి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ గారి 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి గాంధీ పటానికి నూలు మాలను వేసి శ్రద్ధాంజలి ఘటించడమైనది. గాంధీకి ఇష్టమైన ఆహారం వేరుశెనగ పప్పు బెల్లం పంచడమైనది. వాకర్స్ గాంధీని ఒక స్పూర్తిగా స్వాతంత్ర ఉద్యమంలో ఎక్కువగా నడిచేవారు. ఆయన పేరు మీద మహాత్మా గాంధీ ఫెలో అని ఒక అవార్డు ఇస్తుంటాము. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ గాంధీ చేసినటువంటి సేవలు స్వాతంత్ర ఉద్యమంలో ఆయన నడిచిన అహింసా మార్గం గురించి వివరించిరి కార్యదర్శి శానంపూడి సుబ్బరాయుడు కోశాధికారి సితారి రత్నయ్య గౌరవాధ్యక్షులు బిరదవోలు రామ్మోహన్ రెడ్డి 203 గవర్నర్ నలుబోలు బలరామయ్య నాయుడు సభ్యులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# గ్రూప్ - 2 ఫలితాల్లో ఏపిపిఎస్‌సిలో ఉద్యోగానికి ఎంపికైన కొత్తపేట యువకుడు



**కొత్తపేట, (రాజధాని వార్తలు):** ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ 2 పరీక్ష ఫలితాల్లో డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట రెడ్డప్పవారి పేటకు చెందిన పోతుల అంబేద్కర్ మొదటి ప్రయత్నంలోనే ఏపిపిఎస్‌సిలో జూనియర్ అసిస్టెంట్‌గా ఎంపికయ్యాడు. ఈ యువకుడు 10వ తరగతి వరకు రావులపాలెం సత్యసాయి విద్యాసంస్థలో చదివి, ఇంటర్మీడియట్ కాకినాడలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఎంపిసి పూర్తి చేశాడు. తర్వాత, 2023 లో భీమవరంలోని ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ కంప్లీట్ చేశాడు. తలిదండ్రులు ఇద్దరు కుమారుడిని ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలని కోరిక ఉండేది. తల్లితండ్రుల కోరిక మేరకు 2023వ సంవత్సరం నుండి పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ గ్రూప్ 2లో ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. చిన్న వయసులోనే గ్రూప్-2 ఆఫీసర్‌గా సెలెక్ట్ కావడంతో పలువుర్లు అంబేద్కర్‌ను అభినందిస్తున్నారు. తల్లితండ్రులు మధుకర్, ఉదయశ్రీ కష్టంతోనే ఈ ఉద్యోగం సాధించానని రానున్న రోజులో మరొక మంచి ఉద్యోగం సాధిస్తానని అంబేద్కర్ తెలిపారు. ఈ పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో తల్లితండ్రుల సహకారంతో పాటు, స్నేహితులు, బంధువులు కూడా ప్రోత్సహించేవారని అంబేద్కర్ తెలిపారు.

# దివిలి కిల్స్‌లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ కోర్స్‌లలో శిక్షణ

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం మండలం, దివితి కిల్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 27, 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు ఐబిఎం డెవలప్‌మెంట్ ప్రొగ్రామ్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంపై ఎపిఎస్ఎస్ డిసి ఎడ్యునెట్ ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించే విధంగా శిక్షణ పొందాలని సూచించారు కళాశాల ప్రిన్సిపల్ డా.గిరిధన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎమర్జింగ్ కోలపై అవగాహన, శిక్షణ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్డీలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఎం.అశ్విన్ కుమార్ ట్రైనర్ 180 మంది విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్, డేటా సైన్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. చైర్మన్ శ్రీనివాసరావు విద్యార్థులను ఈ సందర్భంగా అభినందించారు.




# పేదల పని హక్కును కాల రాసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**గూడూరు, (రాజధాని వార్తలు):** పేదల పని హక్కును కాల రాసే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీ 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం గూడూరు రాజా వీధిలో జాతి మహాత్మా గాంధీజీ పూలమాలలు వేసి సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు, రైతు, కూలీలకు అండగా ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడానికి గ్రామీణ పేదలమైన మనకు "పని" హక్కును కల్పించిన చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు ఉద్యమిస్తామని గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పీ.ఎం నాయకులు టి.వెంకటరామిరెడ్డి, బి.వి.రమ ణయ్య, పామంజి మణి, ధారా కోటేశ్వరరావు, పుట్టా శంకరయ్య, ఎస్.డి.రఫీ ఎస్.కే.జిలాని, గండికోట మధు, వెంకటరమణ, జి. శివయ్య కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, ఎంబేటి చంద్రయ్య, గుర్రం రమణయ్య, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

